దళిత మహిళ పై దాడిని ఖండిస్తున్నాం

మహిళను పరామర్శిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

ఆర్కేపురం, సెప్టెంబర్ 20 : నిమజ్జన ఊరేగింపులో సరూర్‌నగర్ డివిజన్ చేరుకుతోట కాలనీకి చెందిన దళిత మహిళపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ అన్నారు. నిమజ్జన ఊరేగింపులో మన్సూరాబాద్‌కు చెందిన జక్కిడి రఘువీర్‌రెడ్డి, విజయ్, ప్రతీక్‌ల దాడిలో గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న స్వరూప రాణిని శుక్రవారం కార్పొరేటర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత మహిళకు జరిగిన అవమానానికి, అన్యాయానికి తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

విశ్వకర్మ జయంతికి
ఎంపీ ఈటలకు ఆహ్వానం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 20: దిల్‌సుఖ్‌నగర్‌లో ఈ నెల 22న నిర్వహించనున్న శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ రావాలని ఉత్సవ నిర్వాహకులు శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. దిల్‌సుఖ్‌నగర్ స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు కీర్తిగారి అనంతచారి, గౌరవ సలహాదారులు శ్రీనివాసచారి, శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ కమిటీ చైర్మన్ సత్యంచారి, కోశాధికారి రవిచారి తదితరులు ఉన్నారు.

ఎంబీఏ ఈవినింగ్ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 20: ఓయూ పరిధిలోని ఎంబీఏ ఈవినింగ్ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్–ఈవినింగ్) కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫీజును ఈనెల 26లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

కాంగ్రెస్‌ది అసమర్థపాలన

- తులం బంగారం ఇస్తామని మోసం
- హామీలను తుంగలో తొక్కారు
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, సెప్టెంబర్20: ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన 35 షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పై మేయర్ ఫైర్ అయ్యారు. తనకు సమాచారం ఇవ్వకుండా చెక్కులు ఎలా పంచుతారని ప్రశ్నించారు. తహసీల్దార్ మాత్రం తాను ముందుగానే సమాచారం ఇచ్చానని తెలిపారు. మేయర్ తనకు సమాచారం ఇవ్వలేదని చెప్పడం సరి కాదన్నారు. మూడు సార్లు ఫోన్ చేసి చెప్పిన తర్వాత కూడా ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అనేక తప్పుడు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ఆమె మండి పడ్డారు. మహిళలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇంత వరకు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. మహిళలకు ఇస్తున్న రూ.2500లు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటి వరకు రైతు బంధు ఇవ్వలేదన్నారు. రైతులకు రుణ మాఫీ ఎంత మందికి చేశారో వారి దగ్గర లెక్కలు లేవన్నారు. అన్ని తప్పుడు వాగ్దానాలు, తప్పుడు లెక్కలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. అసమర్థ పాలన నడుస్తుందన్నారు. ప్రజలను మోసం చేసుడేతప్ప మంచి చేయడం రాదన్నారు. ఆరు గ్యారంటీల సంగతి తేల్చకుండా ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నీరజా రెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ రఘుకుమార్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, సెప్టెంబర్ 20 :ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోయినగర్ బస్తీలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ముఖ్య అతిథిగా హాజరై అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన పోషక పదార్థాల ఎగ్జిబిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవటం ద్వారా కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించి, ప్రతి తమ సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషక విలువలు అధికంగా ఉన్న అహారం తీసుకోవాలని గర్భిణులకు, తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, టీచర్లు పద్విని, సుజాత, రూప, అపర్ణ, సహాయకురాలు సుక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌లో ప్రతిభ చాటిన క్రీడాకారుడికి సన్మానం

సైదాబాద్, సెప్టెంబర్ 20 : కజకిస్తాన్ దేశంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో రెండు సిల్వర్, రెండు కాంస్య పతకాలను ఐఎస్ సదన్ డివిజన్‌కు చెందిన క్రీడాకారుడు సాధించాడు. స్విమ్మింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చిన సైదాబాద్ డివిజన్‌కు చెందిన మోహన్‌రెడ్డిని శుక్రవారం బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్‌రెడ్డి స్విమ్మింగ్‌లో నాలుగు విభాగాల్లో వంద మీటర్లు, 220 మీటర్లు, 400 మీటర్స్ ఫ్రీస్టైల్‌లో, 450 రిలే పోటీల్లో రెండు సిల్వర్, రెండు కాంస్య పతకాలను సాధించాడని తెలిపారు. వ్యక్తిగత విభాగంలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారుడు మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేసి రిటైర్డుకావటం జరిగిందన్నారు. రిటైర్డు అయిన తర్వాత కూడా క్రీడల్లో రాణిస్తూ అందరి మన్ననలను పొందుతూ పతకాలను సాధించటం సంతోషంగా ఉందన్నారు.

మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, జంగం మధుకర్ రెడ్డి

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

మన్సూరాబాద్‌కు వెళ్లే మార్గంలో రోడ్ల ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

మన్సూరాబాద్, సెప్టెంబర్ 20: ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పావని హెచ్చరించారు. ఎల్బీనగర్ కామినేని చౌరస్తా నుంచి మన్సూరాబాద్ చౌరస్తా మీదుగా సుష్మ వరకు, మన్సూరాబాద్ చౌరస్తా నుంచి డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాల వరకు చిరు వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించి వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం ఎల్బీనగర్ కామినేని చౌరస్తా నుంచి మన్సూరాబాద్ చౌరస్తా వరకు రోడ్లు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను జేసీబీ సహాయంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూల్చి వేతలు చేపట్టిన ఫుట్‌పాత్‌లు, రోడ్లపై తిరిగి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ అక్బర్, సిబ్బంది శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలి

వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మత్స్యకారుల సంఘం నాయకులు

కందుకూరు, సెప్టెంబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలని మత్స్యకారుల సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పులిగాజుల జంగయ్య ముదిరాజ్, మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ కాకి రాములు ముదిరాజ్ కోరారు. ఈ నెల 25న హలో మత్స్యకార చలో ఇబ్రహీంపట్నం వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సొసైటీకి రూ. 10లక్షలు, వంద శాతం సబ్సిడీపై రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలను కబ్జాల నుంచి కాపాడాలని కోరారు. మాజీ డైరెక్టర్ పిట్టల పాండు ముదిరాజ్ , మాజీ ఎంపీటీసీ గొర్రెంకల అనురాధ యాదయ్య ముదిరాజ్ ,మధుసూదన్ ముదిరాజ్, సురేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 20: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ, బీఎస్సీ, బీకామ్ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్షలను ఈనెల 27 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్

బడంగ్‌పేట, సెప్టెంబర్20: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి 12వ డివిజన్ రంగనాయకుల కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా సేవలందించిన చిన్నప్ప నాయుడు, శ్రీశైలం, శంకర్‌లను కార్పొరేటర్ యాతం పవన్ కుమార్, కాలనీ వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. చాలా కాలం పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కార్పొరేటర్ అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించేది ఉపాధ్యాయులే అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకమన్నారు. మంచి సేవలు అందించిన ఉపాధ్యాయులు పోవడం బాధాకరమన్నారు. వృత్తిరీత్యా ప్రతి ఒక్కరికీ బదిలీ తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు విష్ణు, రాఘవేంద్రమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సకీనా బేగం, పద్మ, అనిల్, శ్రీనివాస్ నాయక్, రామ కృష్ణ, అంగన్ వాడీ టీచర్ స్వరూప, విద్యా కమిటీ చైర్మన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలుపాలి

మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సరిత

కందుకూరు, సెప్టెంబర్ 20 : గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలుపాలని ఎంపీడీవో సరిత తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ముసాయిదా జాబితాను ఈ నెల 13న ప్రచురితం చేసినట్లు తెలిపారు.దీనిపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరిస్తామని చెప్పారు. 26న అభ్యంతరాలను డిస్పోజ్ చేసి, 28న తుది జాబితాను విడుదల చేస్తామని వివరించారు. వివాహం చేసుకొని వెళ్లిన , మరణించిన వారి పేర్లను తొలగించాలని, ఒకే కుటుంబంలో ఉన్న వారిని ఒకే వార్డులో పేర్లను ఉండే విధంగా చూడాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులను కోరారు. పంచాయతీల వారీగా ఇంటింటి సర్వే నిర్వహించి రాజకీయ పార్టీల అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకొని ఫైనల్ జాబితాను తయారు చేస్తామని సరిత తెలిపారు. తుది జాబితా విడుదల కాకముందు రాజకీయ నాయకులు తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో దండోరా వేయిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు గోపాల్, ఎంపీఓ గీత, మాజీ ఎంపీపీ ఆనేగౌని అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సురుసాని ఎల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, సౌడపు శేఖర్‌గౌడ్, మహమ్మద్ ఖాదీర్, పాండురం గారెడ్డి, మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 20 :పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని భేగంపంక్షన్‌హాల్‌లో తహసీల్దార్ రవీందర్ దత్తు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలి

కందుకూరు, సెప్టెంబర్ 20 : కుల సంఘాలను ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు తల్లోజు సాయి కుమార్ చారి శుక్రవారం సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలని , వృత్తిని నమ్ముకొని విశ్వబ్రాహ్మణులకు పూట గడవడం లేదని సీఎంకు వివరించారు. పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మన్సూరాబాద్, సెప్టెంబర్ 20: సీఎం సహాయనిధిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా సూచించారు. మేడిపల్లి, శ్రీనివాసకాలనీకి చెందిన అనసూయ అనారోగ్య సమస్యలతో నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించుకున్నారు. చికిత్స ఖర్చును భరించలేని స్థితిలో ఉన్న కుటుంబసభ్యులు విషయాన్ని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయ నిధి ద్వారా రూ. 21 వేలను మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును శుక్రవారం నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బాధితుడికి ఆయన అందజేశారు.

చెక్కు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

గణేశ్ లడ్డూ వేలంపాట

ఎల్బీనగర్, సెప్టెంబర్ 20: గడ్డిఅన్నారం డివిజన్ వివేకానందనగర్‌లో వివేకానందనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి మండపంలో పూజలు అందుకున్న లడ్డూ వేలంలో రూ. 85 వేలకు బీఆర్ఎస్ నాయకుడు ఐలేని నర్సింహరావు దక్కించుకున్నారు. లడ్డూను వేలంలో దక్కించుకున్న ఐలేని నర్సింహరావు కుమారుడికి వివేకానందనగర్ యూత్ అసోసియేషన్ నిర్వాహకుడు మద్దెల సునిల్ బాబు అందజేశారు.

కందుకూరు: మండలంలో గణేశ్ నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని దెబ్బడగూడ, బాచుపల్లి గ్రామాల్లో ఆటపాటలతో గ్రామాల్లో పురవీధుల్లో గుండా తీసువెళ్లి చెరువుల్లో నిమజ్జనాలు నిర్వహించారు.

దెబ్బడగూడలో లడ్డూను కైవసం చేసుకున్న జంగారెడ్డి

లడ్డూను దక్కించుకున్న నర్సింహరావు

మండల పరిధిలోని దెబ్బడగూడ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ నిమజ్జనం సందర్భంగా లడ్డూను వేలం పాట నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన కల్లెం జంగారెడ్డి,కుమారులు, యాదగిరిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రూ. 2లక్షలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు కళ్లెం సుధాకర్‌రెడ్డి. నాయకులు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి,కల్లెం రవికాంత్‌రెడ్డి, అమ్రాబాదు, క్రిష్ణ,కల్లెం రాజేందర్‌రెడ్డి,మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి,అమ్రబాదు శ్రీనివాస్ గుప్తా, ఇంద్రసేనారెడ్డి, దయాక్ రెడ్డి,విఘ్నేశ్వర్‌రెడ్డి,ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాచుపల్లిలో .. యువసేనా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో బీఆర్ఎస్ మండల యూత్ నాయకులు ఎగిరి వెట్టి నరేశ్ పాల్గొని రూ. 51వేలకు కైవసం చేసుకున్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సురేశ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రాములమ్మకు నివాళి

కందుకూరు, సెప్టెంబర్ 20 : బీఆర్ఎస్ నేత పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గానుగపేట రాములమ్మ మృతి తీరని లోటని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తిమ్మాపూరు గ్రామానికి వచ్చి మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.కుటుంబాన్ని ఆదుకోవడానికి కృషి చేస్తానన్నారు. ఆమె వెంట తాజా మాజీ సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్, తాండ్ర దేవేందర్, యాదగిరి, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అరికట్టాలి

మాట్లాడుతున్న ఏపీఎం కవిత

కందుకూరు, సెప్టెంబర్ 20 : మనుషుల అక్రమ రవాణాను అరికట్టాలని ఏపీఎం కవిత తెలిపారు. మండల పరిషత్ సమావేశపు హాలులో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అక్రమ రవాణాపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ఆమె మాట్లాడారు. అక్రమ రవాణా, లైంగిక వ్యాపారానికి వ్యతిరేరంగా పోరాడాలని కోరారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్ నెట్ ద్వారా, సైబర్ ట్రాఫికింగ్‌కి గురవుతున్నారని చెప్పారు. అక్రమ రవాణా జరగకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రపంచంలోనే అక్రమ రవాణా అనేది పెద్ద నేరమని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్‌లు శృతి, శివ, సుప్రియ, అంబర్ సింగ్, సీసీలు, వీఓ మహిళలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కందుకూరు, సెప్టెంబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మండల విద్యావనరుల కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఎంఈవో మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు నెలలుగా బిల్లులను ప్రభుత్వం చెల్లించడంలో జాప్యం చేస్తుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటేనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదని తెలిపారు.

పథకాలను వినియోగించుకోవాలి

కందుకూరు, సెప్టెంబర్ 20 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో రూ. 500లకే మజూరైన గ్యాస్ సిలిండర్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఎండీ అప్జల్ భేగ్‌తో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టరు పాండురంగారెడ్డి, రూప్ చందర్, యాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబు,నవాబ్, క్రిష్ణానాయక్, కర్నాకర్, పర్వతాలు, రాంచందర్ పాల్గొన్నారు.

నేదునూరులో ప్రొసిడింగ్‌ను అందజేస్తున్న శమంత ప్రభాకర్‌రెడ్డి

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Sri M.Ravinder Reddy and others have filed a suit for Declaration, Recovery of Possession and for Mandatory Injunction in O.S.No. 921 of 2023 on the file of IIIrd Additional District Judge, R.R. District Courts at L.B.Nagar, in respect of Open Plot in Sy.No. 57/1, consisting of Room admeasuring 2000.00 Sq.yards, situated at Mallikarjuna Nagar, Kharmanghat Village, Saroornagar Revenue Mandal, R.R. District against G.Chenna Reddy and others with regard to the above mentioned land.The said G.Chenna Reddy and others have illegally grabbed and occupied my client's land and started construction. It is further submitted that my client has filed Interlocutory Application in I.A.No. 724 of 2023 in O.S.No. 921 of 2023 not to alienate pending disposal of the suit schedule property After Detail enquiry the Hon'ble IIIrd Additional District Judge, R.R. District Courts at L.B. Nagar was pleased to grant Ad-Interim Injunction in I.A.No. 724 of 2023 in O.S.No. 921 of 2023 by order Dt. 27-08-2024, pending disposal of the suit. It is further Informed to the General Public that (1) G.Chenna Reddy, (2) G.Lalithamma, (3) E.Venkateswaralu, (4) E.Kavitha, (5) M/s. Mahalakshmi Constructions, Rep. by its Managing Partner M.Tirumala Reddy are trying to alienate the property belonging to my client under the guise of Sy.Nos. 73, 74, 76, 77 & 78 and Sy.No. 53 & 54 to IIIrd parties by suppressing the fact of the prohibitory orders passed in I.A.No. 724 of 2023 in O.S.No. 921 of 2023. The said order copy is already furnished to the SRO to make an entry in prohibitory list under section 22 of Registration Act.

2. As such the General Public are hereby informed not to enter into any kind of transaction with (1) G.Chenna Reddy, (2) G.Lalithamma, (3) E.Venkaleswaralu, (4) E.Kavitha, (5) M/s. Mahalakshmi Constructions, Rep. by its Managing Partner M.Tirumala Reddy as the said property exclusively belongs to my client which was grabbed by G.Chenna Reddy and others, and by virtue of orders passed in I.A.No. 724 of 2023 not to alienate against the above said persons. Inspite of this caution notice if any person ventures/purchase of the said property they will be doing so at their own risk, peril, cost and consequences arising therefrom. The matter is subjudice and pending before the IIIrd Additional District Judge, R.R. District Courts at LB Nagar.

M/s. S.R.SANJEEV KUMAR, K.PAVAN KUMAR, BADRA NANAVATH, Advocates
Off: Flat No. 104. 1st Floor, Brundavan, Prashanth Nagar, Beside Bharath Petrol Pump Lane, Moosarambagh, Hyderabad-500 036, **Cell No. 9848086188.**